క్లుప్తంగా

కంటి వెలుగు ప్రారంభం

సిరికొండ: తాళ్లరామడుగులో కంటి వెలుగు రెండో విడత శిబిరాన్ని జెడ్పీటీసీ సభ్యుడు మాన్‌సింగ్‌నాయక్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రజలకు కంటి పరీక్షలు చేయడంలో గత ఏడాది తొలి విడత కంటి వెలుగు విజయవంతం కావడంతో ప్రభుత్వం ఈ ఏడాది రెండో విడతను నిర్వహిస్తున్నదని తెలిపారు. ఈ శిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సర్పంచ్ లక్ష్మీనర్సయ్య, ఎంపీటీసీ గోవర్ధన్, ఎంపీడీవో లక్ష్మీప్రసాద్, మెడికల్ ఆఫీసర్ అరవింద్ ఉన్నారు.

పశువులకు ముందస్తు టీకాలు

సిరికొండ: చీమన్‌పల్లిలో పశువైద్య శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. నాలుగు నుంచి ఎనిమిది నెలల వయసు గల 243 ఆడ దూడలు, లేగదూడలకు గర్భకోశ వ్యాధులు రాకుండా ముందస్తుగా టీకాలను వేసినట్లు మండల పశుసంవర్ధక శాఖ అధికారి బాబురావు తెలిపారు. 14 పశువులకు వైద్య పరీక్షలు జరిపి గర్భాశయ వ్యాధులను గుర్తించి తగిన చికిత్స చేసి అవసరమైన మందులను పాడి రైతులకు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. సర్పంచ్ పద్మశివారెడ్డి, వెటర్నరీ అసిస్టెంట్లు శ్రీనివాస్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

పనులు నాణ్యతతో చేయాలి



మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలో చేపడుతున్న మన ఊరు–మన బడి పనులు నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని ఎంపీడీవో లింగం నాయక్ సూచించారు. మంగళవారం సిర్‌పూర్ పాఠశాలలో చేపడుతున్న మన ఊరు – మన బడి పనులను తనిఖీ చేశారు. అదేవిధంగా న్యాల్‌కల్‌లో కంటి వెలుగు శిబిరం పరిశీలించారు. లక్ష్యం మేరకు పరీక్షలు పూర్తి చేశారా అని అడిగి తెలుసుకుని, పలు సూచనలు, సలహాలు చేశారు.

పదోన్నతులు కల్పించాలని డిమాండ్

నిజామాబాద్‌అర్బన్: జిల్లా భాషా పండితులు, పీఈటీలు, పండిత పీఈటీల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా పరిషత్ వద్ద బతుకమ్మ ఆడి నిరసన తెలిపారు. పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు. అంతేగాక 9,10 తరగతుల సహాయ నిరాకరణ యథావిధిగా కొనసాగుతుందని తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జమీలుల్లా, ప్రధాన కార్యదర్శి రమణాచారి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గంట్యాల ప్రసాద్, మహిళా అధ్యక్షురాలు శివ నాగమణి, ఉపాధ్యక్షులు షాలి అరుణోదయ రేవతి రమణి, కోశాధికారి సతీష్ వ్యాస్, తదితరులు పాల్గొన్నారు

అలరించిన నృత్యాలు



నిజామాబాద్‌అర్బన్: కాకతీయ ఇంజినీరింగ్ విద్యార్థుల నృత్యాలు అలరించాయి. మంగళవారం మొదటి సంవత్సరం విద్యార్థులకు ఫ్రెషర్స్ పార్టీ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ రామోజీరావ్ మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రణాళిబద్ధంగా చదివి మంచి భవిష్యత్తుకు మార్గం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

రేవంత్ రెడ్డి పాదయాత్రకు సంఘీభావం

నిజామాబాద్ సిటీ: ములుగు నియోజకవర్గంలో పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేపట్టిన పాదయాత్రకు జిల్లా కాంగ్రెస్ నాయకులు సంఘీభావం తెలిపారు. మంగళవారం పీసీసీ కోశాధికారి, మాజీమంత్రి సుదర్శన్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి, పీసీసీ ఉపాధ్యక్షుడు తాహెర్, ప్రధాన కార్యదర్శులు నగేష్ రెడ్డి, గడుగు గంగాధర్, మాజీ విప్ ఈరవ్రతి అనిల్, డీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ జావిద్ అక్రమ్‌లు ములుగుకు తరలివెళ్లారు. ఆయనతో పాటు పాదయాత్రలో పాల్గొన్నారు.

రాష్ట్ర బడ్జెట్‌లో నేతన్నలకు అన్యాయం

నిజామాబాద్‌నాగారం: తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో నేతన్నల సంక్షేమానికి ఒక్క రూపాయి కేటాయించకుండా అన్యాయం చేశారని జాతీయ చేనేత ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ కోశాధికారి సిలివేరి గణేష్ మంగళవారం తెలిపారు. అసెంబ్లీలో ఆర్థిక మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత నేతన్నలు ఎంతో అభివృద్ధి పథంలో నడుస్తున్నారని మాయమాటలు చెప్పడం తప్ప నిధులు కేటాయించకపోవడం శోచనీయమని అన్నారు. నేతన్నలు అంత తెలివి తక్కువ వారు ఏమీ కాదని హితవు పలికారు. ఇప్పటికైనా ప్రభుత్వం చేనేత రంగానికి చేయూతనిచ్చి కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మండలానికి 300 ఇళ్లిస్తాం

- ఆర్టీసీ చైర్మన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్
- రూ.7.56 కోట్లతో అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు



రాంపూర్‌లో పనులను ప్రారంభిస్తున్న రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, ఎమ్మెల్సీ వీజీగౌడ్

డిచ్‌పల్లి(నిజామాబాద్‌రూరల్) : రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గానికి 2 వేల డబుల్‌బెడ్ రూం ఇళ్లను మంజూరు చేసిందని, ఇందులో భాగంగా రూరల్ నియోజకవర్గంలోని ప్రతి మండలానికి 300 ఇళ్ల చొప్పున ఇస్తామని ఆర్టీసీ చైర్మన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ తెలిపారు. ఎమ్మెల్సీ వి.గంగాధర్ గౌడ్ స్వగ్రామమైన డిచ్‌పల్లి మండలం రాంపూర్ గ్రామంలో రూ.7.56 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు బాజిరెడ్డి గోవర్ధన్ మంగళవారం ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ.. ఎలాంటి అభివృద్ధి పనులు చేయకుండా బీఆర్‌ఎస్ పార్టీని, రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించే వారికి గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధిని చూపి గట్టిగా సమాధానం ఇవ్వాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. అభివృద్ధి పనులు చేసిన వారికే మరోసారి పట్టం కట్టాలని కోరారు. రాంపూర్, చీమనపల్లి గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరు చేయిస్తానని బాజిరెడ్డి హామీ ఇచ్చారు.

రాజకీయ జీవితం ఇచ్చారు: వీజీ గౌడ్

స్వగ్రామమైన రాంపూర్‌తో పాటు చుట్టూ ఉన్న ఏడు గ్రామాల ప్రజలు తనకు రాజకీయ జీవితాన్ని ఇచ్చారని, వారి ఆశీస్సులతో ఈ స్థాయికి ఎదిగానని ఎమ్మెల్సీ వీజీ గౌడ్ తెలిపారు. రాంపూర్ సొసైటీ చైర్మన్‌గా 30 ఏళ్ల పాటు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని, 9 సంవత్సరాల పాటు డీసీసీబీ చైర్మన్‌గా పని చేశానన్నారు. రెండు సార్లు ఎమ్మెల్సీని అయ్యానని, రాజకీయ జీవితాన్ని ఇచ్చిన ప్రజల కోసం పలు అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు. పదవులు శాశ్వతం కావని, చేసిన అభివృద్ధిని ప్రజలు జీవితకాలం గుర్తుంచుకుంటారని పేర్కొన్నారు. డీసీఎంఎస్ చైర్మన్ సాంబరి మోహన్, జెడ్పీటీసీలు బాజిరెడ్డి జగన్, దాసరి ఇందిరలక్ష్మీనర్సయ్య, సర్పంచి పాపాయి తిరుపతి, ఎంపీటీసీ పోతర్ల సుజాతరవి, సొసైటీ చైర్మన్ తారాచంద్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు చింత శ్రీనివాస్ రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో గోపిబాబు, పీఆర్ డీఈ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

నిధులు మంజూరు

ధర్పల్లి: మండల కేంద్రంలోని బ్రహ్మకుమారిల ఓంశాంతి ధాన్య మందిర నిర్మాణానికి రూ. 5 లక్షలు, గంగపుత్ర సంఘం భవన నిర్మాణానికి రూ.5 లక్షలు ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ నిధులను మంజూరు చేసినట్లు ఎంపీపీ సారిక హనుమంత్ రెడ్డి తెలిపారు. వీటికి సంబంధించిన ప్రొసీడింగ్ పత్రాలను మంగళవారం ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ లబ్ధిదారులకు అందజేశారు. అడిగిన వెంటనే నిధులు మంజూరు చేసినందుకు జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌కు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. సర్పంచ్ ఆర్మూర్ బాలరాజ్, నాయకులు హనుమంతు రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, సుభాష్ ఉన్నారు.

వృద్ధాశ్రమం ప్రారంభం

డిచ్‌పల్లి: రాంపూర్‌లో రూ.కోటి వ్యయంతో అన్ని హంగులతో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ వృద్ధాశ్రమ భవనాన్ని మంగళవారం ఎమ్మెల్సీ వీజీగౌడ్, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతుతో కలిసి ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ప్రారంభించారు. వృద్ధాశ్రమం ఆవరణలో రూ. 5 లక్షల అంచనా వ్యయంతో ఏర్పాటు చేస్తున్న గ్రీన్ పార్క్ పనులకు శంకుస్థాపన చేశారు. వృద్ధాశ్రమంలోని వివిధ విభాగాలను సందర్శించి సదుపాయాలను పరిశీలించారు. రూ.22 లక్షల వ్యయంతో నిర్మించిన రైతువేదిక భవనాన్ని ప్రారంభించారు.

వధూవరులకు కొత్త బట్టలు

ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా

నిజామాబాద్‌నాగారం: ఎమ్మెల్యేగా ఉన్నంత కాలం నగరంలోని నూతన వధూవరులకు సొంత ఖర్చులతో కొత్త బట్టలు అందజేస్తానని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్తా తెలిపారు. మంగళవారం నగరంలోని న్యూ అంబేడ్కర్ భవనంలో 198 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులతో పాటు, నూతన వధూవరులకు కొత్త బట్టలను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే గణేశ్ మాట్లాడుతూ.. ప్రతి ఇంటికి సంక్షేమం, ప్రతి ఒక్కరి ముఖంలో సంతోషమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. దేశానికి కేసీఆర్ నాయకత్వం కావాలని ఆకాంక్షిస్తున్నారని, సంక్షేమ పథకాలే తెలంగాణకి రోల్ మోడల్ అన్నారు. అలాగే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను 59 మంది బాధిత కుటుంబాలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతూ కిరణ్, నుడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి బీఆర్‌ఎస్ కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.



కల్యాణ లక్ష్మి చెక్కులతో పాటు కొత్త బట్టలు అందజేస్తున్న ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా

ముగిసిన ఖిల్లా రామాలయ బ్రహ్మోత్సవాలు

డిచ్‌పల్లి(నిజామాబాద్‌రూరల్): జిల్లాలోనే అపురూప శిల్పకళా నిలయంగా చారిత్రక ప్రసిద్ధి పొందిన డిచ్‌పల్లి ఖిల్లా రామాలయంలో వారం రోజులుగా జరుగుతున్న శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు మంగళవారం ఘనంగా ముగిశాయి. ఉత్సవాల్లో భాగంగా ఉదయం నాకబలి, పుష్పయాగం, ఉద్వాసన బలి కార్యక్రమాలను ఆలయ ప్రధానార్చకులు సుమిత్‌శర్మ దేశ్‌పాండే ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. మధ్యాహ్నం జరిగిన నాగవెల్లి కార్యక్రమంలో భక్తులు ఒకరిపై ఒకరు కుంకుమ, గులాలు చల్లుకున్నారు. అర్చకులు శ్రీ సీతారాముల విగ్రహాలను ఎత్తుకుని భక్తి పారవశ్యంతో నృత్యాలు చేశారు. రాత్రి 8 గంటలకు ఏకాంతసేవ కార్యక్రమంతో ఉత్సవాలు ముగిశాయి. ఆలయ ధర్మకర్త గజవాడ రాందాస్ గుప్తా, ఆలయ కమిటీ చైర్మన్ పొద్దుటూరి మహేందర్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ గజవాడ జైపాల్, సర్పంచ్ గడ్డం రాధాకృష్ణారెడ్డి, ఎంపీటీసీ కొత్తూరు మానససాయి పాల్గొన్నారు.



వేతన సవరణ ఒప్పందం అమలు చేయాలి



ధర్నా చేస్తున్న బీఎస్ఎన్ఎల్ ఉద్యోగులు

నిజామాబాద్ సిటీ: గుర్తింపు సంఘాలతో మూడో వేతన సవరణ ఒప్పందం మీద బీఎస్ఎన్ఎల్ యాజమాన్యం సంతకం చేసి వెంటనే వేతన సవరణ అమలు చేయాలని బీఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఈవీఎల్ నారాయణ డిమాండ్ చేశారు. మంగళవారం నగరంలోని గాంధీచౌక్ సంచార్‌భవన్ ఎదుట ఉద్యోగులు మధ్యాహ్న భోజన సమయంలో జాయింట్ ఫోరమ్ ఆఫ్ బీఎస్ఎన్ఎల్ నాన్ ఎగ్జిక్యూటివ్ యూనియన్స్ ఆధ్వర్యంలో ఉద్యోగులు తమ డిమాండ్ల సాధనకు ధర్నా చేశారు. నాన్-ఎగ్జిక్యూటివ్ ఉద్యోగుల కోసం కొత్త ప్రమోషన్ పాలసీ మీద గుర్తింపు సంఘాలు చేసిన ప్రతిపాదనలను ఆమోదించాలని, ఏ రకమైన అడ్డంకులు లేకుండా బీఎస్ఎన్ఎల్ 4జీ, 5జీ సర్వీసులను వెంటనే ప్రారంభించాలి డిమాండ్ చేశారు.

ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించండి



సిరికొండ : ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితమని, ప్రజలు ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించాలని ఆర్టీసీ ఆర్మూర్ డిపో మేనేజర్ కవిత సూచించారు. మండలంలోని గడ్కోల్ గ్రామంలో ప్రజల వద్దకు ఆర్టీసీ బస్సు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ.. ప్రయాణికులకు తక్కువ చార్జీలతో అన్ని రకాల సౌకర్యాలను ఆర్టీసీ కల్పిస్తున్నందున, ఆర్టీసీని ఆదరించాలని కోరారు. వచ్చే సోమవారం నుంచి ఆర్మూర్ డిపో నుంచి గడ్కోల్ మీదుగా హైదరాబాద్‌కు బస్సును ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. దివ్యాంగులకు బస్ పాస్‌లను ఆమె పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ దేవాగౌడ్, ఎంపీటీసీ గంగారం, వీడీసీ చైర్మన్ శంకర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉపాధి పనులకు నిధులు పెంచాలి



ఖాళీ కుర్చీకి వినతిపత్రం ఇస్తున్న నేతలు

డిచ్‌పల్లి: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం(ఎన్‌ఆర్‌ఈజీఎస్) పనులకు ప్రభుత్వం వెంటనే నిధులు పెంచాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సీహెచ్ సాయాగౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం డిచ్‌పల్లి మండల పరిషత్ కార్యాలయం వద్ద సీపీఎం(ఎంఎల్) ప్రజాపంథా, కార్మిక సంఘం ప్రతినిధులు నిరసన, ధర్నా నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో అందుబాటులో లేకపోవడంతో ఆయన ఖాళీ కుర్చీకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సాయాగౌడ్ మాట్లాడుతూ.. 2023–24 కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గించి నిరుపేదలైన కూలీలకు నష్టం చేసిందన్నారు. వ్యవసాయ రంగంలో యాంత్రీకరణ పెరగటం వల్ల గ్రామీణ ప్రాంతంలో కూలీలకు, పేదలకు సంవత్సరం పొడుగునా పనులు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని గత సంవత్సరం కేటాయించిన నిధుల కంటే రెండింతలు పెంచాలని కోరారు. నాయకులు వాసరి మోహన్, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఇందూరు దంపతులకు అరుదైన గౌరవం



నిజామాబాద్‌నాగారం: జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్(జేసీఐ) సంస్థలో వివిధ హోదాల్లో పని చేస్తూ లీడర్‌షిప్ ఇతర శిక్షణల్లో విజయవంతంగా పాల్గొన్న నిజామాబాద్ నగరానికి చెందిన దంపతులకు అరుదైన గౌరవం దక్కింది. జేసీఐ ఇందూర్ అధ్యక్షులుగా 2014లో పనిచేసిన జిల్కర్ విజయానంద్, 2017 లో అధ్యక్షురాలిగా పనిచేసిన జిల్కర్ లావణ్యలకు ప్రతిష్ఠాత్మకమైన ఎస్ఎంఏ గ్రాడ్యుయేట్ సర్టిఫికెట్లు దక్కాయి. అదే విధంగా జేసీఐ ఇండియా సీనియర్ మెంబర్స్ అసోసియేషన్ చైర్మన్ మనోజ్ టక్కర్, తనకు ఎక్జిక్యూటివ్ అసిస్టెంట్‌గా విజయానంద్‌ను నియమించారు.

మత సామరస్యాన్ని దెబ్బతీస్తోంది

– కాంగ్రెస్ నేత భూపతి రెడ్డి



ఇందల్వాయి: హాత్ సే హాత్ జోడో అభియాన్ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ రూరల్ ఇన్‌చార్జి డాక్టర్ భూపతి రెడ్డి తిర్మన్‌పల్లి గ్రామంలో మంగళవారం పార్టీ కార్యకర్తలతో సమావేశమయ్యారు. పార్టీ జెండాను ఆవిష్కరించి కార్యకర్తలతో భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. బీజేపీ దేశంలో మత సామరస్యాన్ని దెబ్బతీస్తుందని భూపతి రెడ్డి విమర్శించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నవీన్ గౌడ్, నాయకులు సుధాకర్, వెంకటరెడ్డి, లక్ష్మి, గంగాధర్ పాల్గొన్నారు.

బడ్జెట్ ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించాలి



తెయూ(డిచ్‌పల్లి) : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టే బడ్జెట్ ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించాలని తెలంగాణ యూనివర్సిటీ అర్థశాస్త్ర విభాగం బీవోఎస్ చైర్మన్ ఏ పున్నయ్య పేర్కొన్నారు. మంగళవారం తెయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ సెమినార్ హాల్‌లో అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన పోస్ట్ బడ్జెట్ సింపోజియంలో ఆయన ప్రసంగించారు. ప్రాంతాల మధ్య విపరీతమైన వ్యత్యాసాలు ఉన్నాయని, వీటిని బడ్జెట్ కేటాయింపులతో పూర్తి చేయాలన్నారు. అధ్యాపకులు పాత నాగరాజు, ఈసీ మెంబర్ కే రవీందర్‌రెడ్డి ఉన్నారు.

ప్రొఫెసర్ కాసిం దీక్షకు మద్దతు

తెయూ(డిచ్‌పల్లి): రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కాసిం చేస్తున్న నిరసన దీక్షకు తెలంగాణ యూనివర్సిటీ పీడీఎస్‌యూ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని అధ్యక్షుడు సంతోష్ తెలిపారు. మంగళవారం తెయూ క్యాంపస్‌లో సంతోష్ మాట్లాడుతూ.. రాష్ట్ర బడ్జెట్లో తెలంగాణ యూనివర్సిటీకి కేవలం రూ.39 కోట్ల నిధులు కేటాయించడం శోచనీయమన్నారు. ఈ నిధులు కేవలం యూనివర్సిటీ ఉద్యోగులకు జీతాలకే సరిపోతాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రూ.200 కోట్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

11న బహుజన పొలిటికల్ సెంటర్ ఆవిర్భావ సదస్సు



ఖలీల్‌వాడి: ఈనెల 11న జరగబోయే బహుజన పొలిటికల్ సెంటర్ ఆవిర్భావ సదస్సుకు సంబంధించిన కరపత్రాలను బీఎల్ఎఫ్ నేత దండి వెంకట్ విడుదల చేశారు. నగరంలోని బీఎల్ఎఫ్ జిల్లా కార్యాలయంలో దండి వెంకట్ మాట్లాడుతూ.. బహుజన శ్రామిక వర్గ ప్రణాళిక ముసాయిదాపై హైదరాబాద్‌లో ఆవిర్భావ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథులుగా ప్రొఫెసర్ కాశింతోపాటు వివిధ రంగాలకు చెందిన ప్రముఖ రచయితలు బొర్రా గోవర్ధన్, కవి రచయిత జూపాక సుభద్ర, ప్రొఫెసర్ సూరేపల్లి సుజాతలు హాజరవుతారని తెలిపారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రలకు చెందిన ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు.

నేటి నుంచి అనంత పద్మనాభ స్వామి బ్రహ్మోత్సవాలు

నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రూరల్ మండలం మల్కాపూర్(ఏ) లక్ష్మీ అనంత పద్మనాభస్వామి బ్రహ్మోత్సవాలు నేటి నుంచి 13 వరకు జరుగనున్నాయి. బుధవారం అంకురారోహణ, 9న ధ్వజారోహణము, 10న అనంత పద్మనాభస్వామి కల్యాణోత్సవం, 11న డోలారోహణం, 12న స్వామివారి రథోత్సవం, 13న చక్రతీర్థం, తదితర కార్యక్రమాలు జరుగుతాయి.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	58,400	వెండి (కిలో)	71,500
22 క్యారెట్స్	53,880		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	8	15	క్యాప్సికం	30	50
బెండకాయ	60	80	గాజరుగడ్డ	25	40
బీరకాయ	50	60	పచ్చిమిర్చి	25	40
దొండకాయ	30	50	దోసకాయ	30	50
బీర్నీసుకాయ	30	50	ఆలుగడ్డ	20	40
కాకరకాయ	30	50	గోబిగడ్డ	10	20
వంకాయ	35	50	గోబిపువ్వు	25	40
పాలకూర	10	20	బీట్‌రూట్	20	40
మెంతికూర	30	50	గోరుచిక్కుడు	35	60
కొత్తిమీర	30	50	చిక్కుడు	40	60
పుదీనా	40	60			

– ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సిడ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏపియన్)

స్క్రీన్–1– రైటర్ పద్మభూషణ్ – 10.40
పఠాన్ (హిందీ)– 1.25,4.20,7.20,10.15
స్క్రీన్–2– మైఖేల్ –10.35
బుట్టబొమ్మ–1.45,7.45
రైటర్ పద్మభూషణ్– 4.45,10.25
స్క్రీన్–3– మైఖేల్– 1.35,7.35,10.30
వాల్తేరు వీరయ్య–4.35

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్–1– పఠాన్ – (హిందీ), 12.45, 3.30, 6.15, 10.00
స్క్రీన్–2 రైటర్ పద్మభూషణ్ – 10.05
వాల్తేరు వీరయ్య– 12.45,7.20
పఠాన్–(హిందీ)– 4.05 10.40
స్క్రీన్–3– వాల్తేరు వీరయ్య–10.15
మైఖేల్–1.35 రెబల్స్ ఆఫ్ తుపాకులగూడెం –4.50
బుట్టబొమ్మ–7.50, రైటర్ పద్మభూషణ్–10.30
స్క్రీన్–4– బుట్టబొమ్మ–11.05,1.45
ప్రేమదేశం–4.25
రైటప్ పద్మభూషణ్–7.40 మైఖేల్–10.20

దేవి	వీరసింహారెడ్డి
నటరాజ్	పఠాన్ (హిందీ)
లలితామహల్	వాల్తేరు వీరయ్య
శ్రీదేవి	సువర్ణ సుందరి
విజయ్	మైఖేల్

బండి సంజయ్‌ని కలిసిన ధన్‌పాల్



సుభాష్‌నగర్: భారతీయ జనతా పార్టీ (బీజేపీ) శక్తి కేంద్రాల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ని రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ మంగళవారం కలిశారు. శక్తి కేంద్రాల సమావేశం హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ అర్బన్‌లో పార్టీ పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. శక్తి కేంద్రాల కార్నర్ మీటింగ్‌లను విజయవంతం చేయాలని బండి సంజయ్ సూచించారని ధన్‌పాల్ తెలియజేశారు.

సీసీఎల్ఏ కమిషనర్‌తో టీఎన్‌జీవో నాయకులు



సుభాష్‌నగర్: చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్(సీసీఎల్ఏ) కమిషనర్ నవీన్ మిట్టల్‌ను టీఎన్‌జీవో రాష్ట్ర, జిల్లా నాయకులు మంగళవారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ మామిళ్ల రాజేందర్, టీఎన్‌జీవో రాష్ట్ర ప్రధానకార్యదర్శి రాయకంటి ప్రతాప్ ఆధ్వర్యంలో నవీన్ మిట్టల్‌కు పుష్పగుచ్ఛం అందజేశారు. ఈసందర్భంగా ధరణి, రెవెన్యూ సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి, పలు అంశాలు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. సమస్యలపై సానుకూలంగా స్పందించిన కమిషనర్ పరిష్కారానికి కృషి చేస్తానని హామీనిచ్చినట్లు ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్ అలుక కిషన్ పేర్కొన్నారు.

కలెక్టర్‌కు శుభాకాంక్షలు



నిజామాబాద్‌నాగారం: నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతును జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంటన సర్పంచుల ఫోరమ్ జిల్లా అధ్యక్షులు ఏటీఎస్ శ్రీనివాస్, కేసీఆర్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు రమణారావు, ఎంపీటీసీ పురుషోత్తం రావు, తదితరులున్నారు.